# అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి

మనూరు, నవంబర్ 20: నియోజకవర్గంలోని గ్రామాలు బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చెందాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మనూరు మండలంలోని ఎల్గోయి, అతిమ్యాల్, ఎన్‌జీ హుక్రాన, డోవూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నూతన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఖేడ్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల నుంచి మొదలు కుని తండాల వరకు సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయలంలో సంక్షేమ పథకాలు కేవలం పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే అందేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక పథకం అందుతున్నదని అన్నారు.



మనూరు : ఎల్గోయి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ముఖ్యంగా రైతుబంధు నేరుగా రైతుల ఖాతాలోకి జమ అవుతున్నాయన్నారు. గత పాలనలో రైతుల కోసం ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తాం అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ముఖ్యం గా వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందని 10హెచ్‌పీ మోటర్లు బిగించుకోవాలని రేవంత్‌రెడ్డి చెప్పడం సిగ్గు చేటన్నారు. రైతుల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి 24గంటల కరెంటు ఇస్తున్నారన్నారు. అంతక ముందు గ్రామాల్లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డిలకు భారీ ఊరేగింపుతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విఠల్‌రావు, మండల నాయకులు మోహన్‌రెడ్డి, నాగేందర్ రావు, గుండప్ప, సురేశ్‌పాటిల్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అప్పుడెట్ల ఉండే... గిప్పుడెట్ల ఉంది**

సిర్గాపూర్, నవంబర్ 20 : కాంగ్రెస్ సర్కారు ఉన్నప్పుడు పాలన ఎట్లుండే.. ఇప్పుడు కేసీఆర్ సర్కార్ పాలన ఎట్లున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి కూతురు శ్రేయారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచాపూర్, పెద్ద ముబారక్‌పూర్, చిన్న ముబారక్‌పూర్ గ్రామాల్లో ఆమె గడప గడపకు పర్యటించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ఇప్పటి వరకు ఎమ్మెల్యే చేపట్టిన సంక్షేమాభివృద్ధిపై స్థానికులకు వివరించారు. చిన్న ముబారక్‌పూర్‌లో కాంగ్రెస్ నుంచి నల్గురు కార్యకర్తలు పార్టీలో చేరగా శ్రేయారెడ్డి పార్టీ కండువా వేసి స్వాగతించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ రావు, మాజీ సర్పంచ్ రాములు, ఎంపీటీసీ ప్రేమలరాములు, శంకర్, శ్రీనివాస్‌సాగర్, కృష్ణసాగర్, అంజయ్య, సాయిలు ఉన్నారు.

**బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన**

నారాయణఖేడ్, నవంబర్ 20: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డికి మద్దతుగా నారాయణఖేడ్ పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది. కేసీఆర్ భరోసా పేరిట సీఎం కేసీఆర్ ప్రకటించిన హామీలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, అభివృద్ధి నిరాటంకంగా కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని, భూపాల్‌రెడ్డిని దీవించాలని కోరారు.



సిర్గాపూర్ : చిన్న ముబారక్‌పూర్‌లో పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువా కప్పుతున్న శ్రేయారెడ్డి



నారాయణఖేడ్ : బస్సులో ప్రయాణికులకు ఓటు అడుగుతున్న ఖేడ్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు



నారాయణఖేడ్ : ర్యాలమడుగు తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాయికోడ్ : శంశోద్దీన్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బస్వరాజుపాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్నపాటిల్

## సొంతగూటికి వార్డు సభ్యుడు

కంగ్టి, నవంబర్ 20: కంగ్టి గ్రామానికి చెందిన 10వ వార్డు మెంబర్ జావెద్ సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రెండురోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరగా ఈ రోజు నిర్ణయం మార్చుకొని తిరిగి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. జావెద్‌తో పాటు మరికొందరు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు విని అందులో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్‌రెడ్డి నాయకులు కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.



జావేద్‌ను పార్టీలోకి చేర్చుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు


వట్‌పల్లి, నవంబర్ 20 : వట్‌పల్లి మండల కేంద్రంలో డీఎస్పీ రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలందరిలో ప్రజాస్వామ్యంపై నమ్మకం కలిగించేలా, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా నిర్వహించే రాపిడ్ యాక్షన్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో జోగిపేట సీఐ నాగరాజు, వట్‌పల్లి ఎస్సై కోటేశ్వర్‌రావు, ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వట్‌పల్లిలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు

## 'లలిత వైభవం'లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

నారాయణఖేడ్, నవంబర్ 20: నారాయణఖేడ్‌లోని మా ఫంక్షన్‌హాల్ ఆవరణలో అర్చకులు మోహన్‌జోషి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లలిత వైభవం కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీరెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మోహన్‌జోషి, జయశ్రీరెడ్డిని సన్మానించగా, మోహన్ జోషి దంపతులను, జయశ్రీరెడ్డి శాలువా, పూలమాలతో సత్కరించారు. ఆమె వెంట ఏఎంసీ వైస్‌చైర్మన్ విజయ్‌బుజ్జి, నాయకులు కోటగిరి సత్యనారాయణ, నర్సింహులు ఉన్నారు.



మోహన్ జోషి దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి

## అంతర్గాంలో బాలల హక్కుల దినోత్సవం

సిర్గాపూర్, నవంబర్ 20: అంతర్గాం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రపంచబాలల హక్కుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హెచ్ఎం భరత్, టీచర్ శివశంకర్ స్వామి విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్లకార్డులపై స్లోగన్స్ రాసి, పిల్లల హక్కులను కాపాడండి.. బంగారు బాల్యం భవిష్యత్‌కు పునాది వేయాలంటూ నినదిస్తూ సమాజానికి చాటి చెప్పారు.



బాలల హక్కుల దినోత్సవంలో టీచర్లు, విద్యార్థులు

## గ్రహణ మొర్రి బాధితులకు ఉచితంగా శస్త్ర చికిత్స

కల్హేర్, నవంబర్ 20: జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో గ్రహణ మొర్రి బాధితులను నిర్ధారించేందుకు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో ఈ నెల 28న శిబిరం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శంకర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ శిబిరంలో 6 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాలు వయస్సు గల బాధిత పిల్లలకు హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ దవాఖానలో ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తున్నామని తెలిపారు. మండలంలో గ్రహణమొర్రి పిల్లలను గుర్తించాలని ఐఈ ఆర్‌టీలను ఆదేశించారు. బాధితు లు శస్త్రచికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పెద్దచెల్మడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

మునిపల్లి, నవంబర్ 20: వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పెద్దచెల్మడలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చెప్పె మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యే గతంలో ఎన్నడు లేని విధంగా మునిపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, నవంబర్ 20 : నారాయణఖేడ్ మండలం మన్యానాయక్ తండాకు చెందిన కర్ర ప్రహ్లద్ నాయక్ మృతి చెందడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, ప్రహ్లద్‌నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఓదార్చారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించిన పక్షంలో అవసరమైన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సాయిలు, మల్‌గొండ ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి